క్లుప్తంగా

పోస్టర్ ఆవిష్కరణ



పోస్టర్ విడుదల చేస్తున్న నాయకులు

నకిరేకల్ : ఆరు గ్యారెంటీలు అమలు చేయాలని కోరుతూ సీపీఐ ఎంఎల్ న్యూడెమాక్రసీ ఆధ్వర్యంలో ఈ నెల 20న చేపట్టనున్న చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఆపార్టీ రాష్ట్ర నాయకుడు ఎం.డేవిడ్ కుమార్ కోరారు. నకిరేకల్‌లో ఆదివారం పార్టీ కార్యాలయంలో చలో హైదరాబాద్ ప్రచార పోస్టర్‌ను ఆయన విడుదల చేసి మాట్లాడారు. కార్యక్రమంలో సీపీఐ ఎంఎల్ న్యూడెమాక్రసీ జిల్లా కార్యదర్శి ఇందూరు సాగర్, అంబటి చిరంజీవి, ఉపేంద్ర, బొమ్మిడి నగేష్, గజ్జి రవి, మామిడోజు వెంకటేశ్వర్లు, చెరుకు సైదులు, పిట్టల అనిల్, సోమయ్య పాల్గొన్నారు.

మాజీ కౌన్సిలర్‌కు సన్మానం



కవిత,దయాకర్ దంపతులను సన్మానిస్తున్న పూర్వ విద్యార్థులు

నల్లగొండ: మున్సిపల్ కౌన్సిలర్ల పదవీ కాలం పూర్తయిన సందర్భంగా పట్టణంలోని 48వ వార్డు మాజీ కౌన్సిలర్ యామ కవిత -దయాకర్ దంపతులను ఆదివారం వారి నివాసంలో ఎన్జీ కాలేజీ 1992 డిగ్రీ బ్యాచ్ విద్యార్థులు శాలువా కప్పి బొకే అందజేసి సన్మానించారు. కార్యక్రమంలో సుంకరబోయిన సైదులు, హరీష్, శ్రీనివాసులు, పాండు, పసుపులేటి జయపాండరి, సుంకరి సైదులు, శ్రీనివాస చారి, వెంకట రమణ, బొమ్మపాల గిరిబాబు, ప్రసన్నకుమార్ పాల్గొన్నారు.

‘అభివృద్ధి చెందిన కులాలను తొలగించాలి’



అభివాదం చేస్తున్న నాయకులు

నకిరేకల్ : ఎస్సీ ఎ గ్రూప్ నుంచి అభివృద్ధి చెందిన కులాలను తొలగించాలని బేడ బుడిగ జంగం రాష్ట్ర నాయకుడు పర్వతం ఆంజనేయులు ప్రభుత్వాన్ని కోరారు. నకిరేకల్‌లో ఆదివారం జరిగిన సంఘం ముఖ్యుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎస్సీ వర్గకరణ అమలులో భాగంగా ఎ గ్రూప్‌లో అత్యంత వెనుకబడిన కులాలతోపాటు, అభివృద్ధి చెందిన మాల ఉప కులాలను చేర్చడం దారుణమన్నారు. ఈ సమావేశంలో చెల్లిమెండ్ల పద్మయ్య, శిరిశాల స్వామి, బాణాల వెంకన్న, కడమంచి వెంకటయ్య, రామచంద్రు, వానరాశి నారాయణ, బుచ్చయ్య, వేముల యాదగిరి తదితరులు పాల్గొన్నారు.

నూతన కమిటీ ఎన్నిక

మునుగోడు: మండలంలోని పలివెల గ్రామ కట్ట మైసమ్మ ఆలయ నూతన కమిటీని ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన అధ్యక్షుడిగా గజ్జెల మల్లయ్య, ఉపాధ్యక్షుడిగా ఆనగంటి నర్సింహ, కార్యదర్శిగా మార్త నర్సిరెడ్డి, సహాయ కార్యదర్శిగా ఆనగంటి కృష్ణ, కోశాధికారిగా చెర్కు సైదులు, సహాయ కార్యదర్శిగా గోసుకొండ సైదులుతోపాటు మరో 12 మందిని కమిటీ సభ్యులుగా ఎన్నుకున్నారు.

బీసీటీయూ అధ్యక్షుడిగా శ్రీనివాసులు



చిట్యాల: మండలంలోని గుండ్రాంపల్లి జెడ్పీహెచ్ఎస్‌లో స్కూల్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న మసరం శ్రీనివాసులు చిట్యాల మండల బీసీటీయూ(బీసీ టీచర్స్ యూనియన్) అధ్యక్షుడిగా నియమితులయ్యారు. ఈమేరకు ఆ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి నల్లమేకల వెంకయ్య ఆదివారం ఉత్తర్వులు జారీ చేశారు.

కవితలకు ఆహ్వానం

చండూరు : ఉగాది కవి సమ్మేళనం, పురస్కారాల ప్రదానోత్సవం చండూరులో నిర్వహించనున్నట్లు చండూరు సాహితీ మేఖల ప్రధాన కార్యదర్శి పున్న అంజయ్య, ప్రధాన వ్యవహర్త మంచుకొండ చిన్న భిక్షమయ్య, నిర్వాహకుడు మద్దోజు సుధీర్‌బాబులు ఆదివారం ఓ ప్రకటనలో తెలిపారు. మూడు దశాబ్దాలుగా నల్లగొండ, హైదరాబాదులో ఉగాది కవి సమ్మేళనం, వివిధ సాహితీ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. ఈ సంవత్సరం దాశరథి కృష్ణామాచార్య శత జయంతి ఉత్సవాలు చండూరులో ఘనంగా నిర్వహిస్తున్నామన్నారు. దాశరథి అగ్నిధార ప్రచురించిన చండూరు సాహితీ మేఖల తెలుగు ఉభయ రాష్ట్రాల స్థాయిలో కవితలు, పద్య గేయ రచన పోటీలను నిర్వహిస్తున్నామన్నారు. ఆసక్తి గలవారు 9396610639 నంబర్‌కు మార్చి 31 లోగా వాట్సాప్ ద్వారా తమ రచనలను పంపాలన్నారు. విజేతలకు సాహితీ మేఖల వ్యవస్థాపకుడు అంబటిపూడి వెంకటరత్నం శాస్త్రి జయంతి సందర్భంగా చండూరులో బహుమతులు అందజేస్తామన్నారు.

ప్రమాదకరంగా మూసీ వంతెనలు



కేతేపల్లిలో మూసీ కుడికాల్వపై రెండు వైపులా రక్షణ గోడలు కూలిపోయి ప్రమాదకరంగా ఉన్న వంతెన



చీకటిగూడెం వద్ద ఇరుకు వంతెన పైనుంచి కాల్వలో బోల్తా పడిన వాహనాన్ని బయటకు తీస్తున్న దృశ్యం(ఫైల్)

- శిథిలావస్థకు చేరిన కుడికాల్వపై వంతెనలు
- పలు చోట్ల రక్షణ గోడలు కరువు
- ఇబ్బందులు పడుతున్న రైతులు, ప్రయాణికులు

కేతేపల్లి : మూసీ ప్రాజెక్టు కుడి ప్రధానకాల్వపై నిర్మించిన వంతెనలు ఇరుకుగా ఉండడంతోపాటు శిథిలావస్థకు చేరి ప్రమాదకరంగా మారాయి. దీంతో అవి ఎప్పుడు కూలి ఏ ప్రమాదం సంభవిస్తుందోనని ప్రజలు ఆందోళన చెందుతున్నారు. మండలంలోని కొత్తపేట గ్రామం నుంచి కొర్లపహాడ్‌కు, కాసనగోడు, బొప్పారం గ్రామాల నుంచి గుడివాడ, నకిరేకల్ గ్రామాలకు, ఉప్పలపహాడ్ నుంచి తుంగతుర్తి, చెర్కుపల్లి గ్రామాలకు వెళ్లే రహదారిపై ఈ వంతెనలు ఉన్నాయి. అదేవిధంగా మూసీ ఆయకట్టులోని అన్ని గ్రామాల్లో కూడా ఒక ఒడ్డు నుంచి మరో వైపు చేరుకోవడానికి వంతెనలు నిర్మించారు. మూసీ ప్రాజెక్టు నుంచి చివరి ఆయకట్టు గ్రామం వరకు దాదాపు 30పైగా వంతెనలు ఉన్నాయి. ఈ గ్రామాలకు వెళ్లే ఆర్టీసీ బస్సులు, ఆటోలు తదితర వాహనాలు ఈ ఇరుకు వంతెనల నుంచే వెళ్తంటాయి. ముఖ్యంగా వ్యవసాయ పనుల నిమిత్తం ట్రాక్టర్లు, ఎడ్లబండ్లు, ఒకేసారి ఈ వంతెన పైకి రావాల్సి వచ్చినపుడు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ఆయకట్టు గ్రామాల్లో కాల్వకు రెండు వైపులా నివాస గృహాలు, పాఠశాలలు, వైద్యశాలలు, ధాన్యం కొనుగోలు కేంద్రాలు వెలిశాయి.

60 ఏళ్ల క్రితం నిర్మాణం

ప్రాజెక్టు నిర్మాణ సమయంలో దాదాపు 60ఏళ్ల క్రితం అప్పుడు అవసరాలకు అనుగుణంగా నిర్మించిన ఈ వంతెనలు ప్రస్తుత కాలానికి అనువుగా లేకుండా పోయాయి. ఈ వంతెనలు కేవలం ఒకే వాహనం మాత్రమే పట్టేంత వెడల్పు ఉన్నాయి. దీనికి తోడు శిథిలావస్థకు చేరాయి. కొన్ని వంతెనలకు ఇరువైపులా రక్షణ గోడలు లేకుండా, స్లాబుకు రంధ్రాలు పడి ఇనుప చువ్వలు బయటకు తేలాయి. పలుచోట్ల రక్షణ గోడలుగా ఏర్పాటు చేసిన ఇనుప కడ్డీలు చోరీకి గురయ్యాయి. మూసీ కాల్వల ఆధునీకరణ పనులకు గత బీఆర్ఎస్ ప్రభుత్వం రూ.60 కోట్లు మంజూరు చేసినా అందులో పాత వంతెనలకు మరమ్మతులు, కొత్త వంతెనల నిర్మాణాలకు అవకాశం కల్పించలేదు. ప్రాజెక్ట్ అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి మూసీ కాల్వపై గల వంతెనలకు మరమ్మతులు చేయించాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

రక్షణ గోడలు నిర్మించాలి



మూసీ కుడికాల్వపై 60ఏళ్ల క్రితం నిర్మించిన వంతెనలు పూర్తిగా శిథిలావస్థకు చేరుకొని వరద తాకిడికి కంపిస్తున్నాయి. కాల్వలో నీటి ప్రవాహం ఉధృతంగా ఉన్నపుడు ఇరుకు వంతెన పైనుంచి వెళ్లాలంటే భయమేస్తుంది. అధికారులు స్పందించి వంతెనలకు ఇరువైపులా రక్షణ గోడలు నిర్మించాలి.

– భద్రయ్య, కొత్తపేట

ప్రయాణించడం ఇబ్బందిగా ఉంది



మా గ్రామం వద్ద ఉన్న ఇరుకు వంతెనలపై ప్రయాణించడం ఇబ్బందిగా ఉంది. రాత్రి పూట అనేక ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి. రాత్రింబవళ్లు రైతులు వ్యవసాయ పనులకు ట్రాక్టర్లు, ఎడ్లబండ్లతో ఈ వంతెనల పైనుంచే వెళ్తుంటాయి. దీంతో ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని ఆందోళనగా ఉంది.

– బొల్క శివశంకర్, కేతేపల్లి

ముమ్మరంగా రోడ్డు విస్తరణ పనులు

మునుగోడు: నియోజకవర్గ కేంద్రమైన మునుగోడులో రోడ్డు విస్తరణ పనులు ముమ్మరంగా కొనసాగుతున్నాయి. గ్రామ శివారులో ఇప్పటికే రోడ్డుకు ఇరువైపులా మురికి కాల్వల నిర్మాణం కొనసాగుతోంది. ప్రధాన కూడలిలో రోడ్డుకు ఇరువైపులా ఉన్న దుకాణాల కట్టడాలను ఇంటి యజమానులు స్వచ్ఛందంగా కూల్చివేసుకుంటున్నారు. కొంతమంది ఆర్అండ్‌బీ అధికారుల సూచనల ప్రకారం రోడ్డుకు మధ్యలో నుంచి 33 ఫీట్ల వెడల్పులో కూల్చివేసుకుంటున్నారు. మరికొందరు మాత్రం అదనంగా మరో 5 ఫీట్లు వదిలి మొత్తం 38 ఫీట్ల వెడల్పుతో తమ కట్టడాలను కూల్చివేసుకుని రోడ్డు విస్తరణకు సహకరిస్తున్నారు.

ఒక్కోచోట ఒక్కో విధంగా..

రోడ్డు విస్తరణలో భాగంగా రోడ్డు మధ్యలో నుంచి ఇరువైపులా 33 ఫీట్లలోపు ఏదైనా కట్టడాలు ఉంటే కూల్చివేసుకోవాలని అధికారులు దుకాణాల యజమానులకు నోటీసులు ఇచ్చారు. అయితే 33 ఫీట్ల చివరిలోనే మురికి కాల్వతోపాటు విద్యుత్ లైట్లు ఏర్పాటు చేయనున్నారు. దీంతో దుకాణాల ఎదుట ఏదైనా వాహనం నిలిపే అవకాశం లేకుండా పోతుంది. దానిని గమనించిన కొందరు దుకాణాల యజమానులు మరో 5 ఫీట్లు వదిలి తమ కట్టడాలను కూల్చివేసుకుంటున్నారు. మరికొందరు మాత్రం 33 ఫీట్ల వరకు మాత్రమే వదిలేస్తున్నారు. దుకాణాల యజమానులు అంతా 38 ఫీట్లు వదిలితే ప్రధాన కూడలితోపాటు రోడ్డు విశాలంగా ఉంటుందని పలువురు పేర్కొంటున్నారు.. అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకుని 38 ఫీట్ల వరకు రోడ్డు విస్తరణ చేయించాలని పలువురు కోరుతున్నారు.



కట్టడాలను కూల్చివేసుకుంటున్న దుకాణాల యజమానులు

రోడ్డు ప్రమాదంలో ఒకరికి తీవ్ర గాయాలు

చిట్యాల: పట్టణంలోని అరవై ఐదో నంబరు జాతీయ రహదారిపై ఆదివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకరు తీవ్ర గాయాలపాలయ్యారు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. హైదరాబాద్ వైపు నుంచి విజయవాడ వైపు ఓ వ్యక్తి బైక్‌పై వెళుతూ ముందు నిలిపి ఉంచిన లారీని వెనుక నుంచి ఢీ కొట్టారు. ఈ ప్రమాదంలో బైక్ నడుపుతున్న వ్యక్తి తీవ్ర గాయాలపాలయ్యాడు. అతడిని స్థానికులు వెంటనే వైద్య చికిత్స నిమిత్తం నార్కట్‌పల్లి కామినేని ఆస్పత్రికి తరలించారు. గాయపడిన వ్యక్తి పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలుస్తోంది. కాగా క్షతగాత్రుడి పూర్తి వివరాలు తెలియరాలేదు. ప్రమాద సంఘటనపై తమకు ఎలాంటి ఫిర్యాదు అందలేదని చిట్యాల పోలీసులు తెలిపారు.

సభ్యత్వ నమోదు

చండూరు (గట్టుప్పల్): ప్రజా సమస్యలపై సమరశీల పోరాటాలు నిర్వహించాలని సీపీఎం జిల్లా సెక్రటేరియట్ సభ్యుడు కర్నాటి మల్లేశం పిలుపునిచ్చారు. ఆదివారం గట్టుప్పల్ మండల కేంద్రంలో ప్రజాసంఘాల ఆధ్వర్యంలో నిర్వహించిన సభ్యత్వ నమోదు కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కార్యక్రమంలో సీపీఎం పట్టణ కార్యదర్శులు కర్నాటి సుధాకర్, పెదగాని నరసింహ, కర్నాటి వెంకటేశం, సీఐటీయూ నాయకులు కక్కునూరి నగేష్‌ఏ సువుల చెన్నయ్య, బొబ్బల చంద్రయ్య, కర్నాటి యాదయ్య, బుచ్చిరెడ్డి, ఏడుకొండలు, అబ్బయ్య, శంకరయ్య, గాలయ్య పాల్గొన్నారు.

మద్యం స్వాధీనం

చౌటుప్పల్ : లింగోజిగూడెం గ్రామంలో అక్రమంగా మద్యం నిల్వ ఉంచిన ఓ ఇంటిపై పోలీసులు ఆదివారం దాడి చేశారు. మద్యం నిల్వ ఉంచి విక్రయిస్తున్న ఇంటి యజమాని పిట్టల నర్సింహను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. రూ.5వేల విలువ గల మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకున్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని సీఐ మన్మథకుమార్ తెలిపారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత

చౌటుప్పల్ రూరల్: చిన్నకొండూర్ గ్రామానికి చెందిన కొండూరు రాధమ్మకు మంజూరైన రూ.40వేల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును ఆదివారం కాంగ్రెస్ నాయకులు అందజేశారు. కార్యక్రమంలో మండల మాజీ అధ్యక్షుడు ఒక్క శ్రీనాథ్, తీగుళ్ల చంద్రయ్య, మోహన్‌రెడ్డి, చిరంజీవి, బాలరాజు పాల్గొన్నారు.

విజేతలకు బహుమతుల పంపిణీ



చిట్యాల: బహుమతి అందిస్తున్న ఎస్ఐ ధర్మా



మర్రిగూడ : ట్రోఫీ అందజేస్తున్న ఇబ్రహీంపట్నం ఎస్ఐ తుప్పరి శ్రీనివాస్

చిట్యాల: గ్రామీణ ప్రాంత విద్యార్థులు అన్ని రకాల క్రీడల్లో రాణించాలని చిట్యాల ఎస్ఐ ఎస్.ధర్మా అన్నారు. చిట్యాలలో మిషన్ పరివర్తన్-యువతేజం కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన మండల స్థాయి కబడ్డీ పోటీల విజేతలకు ఆదివారం ఆయన బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ అందుబాటులో ఉన్న అవకాశాలను సద్వినియోగం చేసుకుని క్రీడా పోటీల్లో రాణించాలన్నారు. ఆరెగూడెం గ్రామ కబడ్డీ టీం మొదటి స్థానం, వెంబాయి టీం రెండో స్థానం, పెద్దకాపర్తి గ్రామ టీం మూడో స్థానంలో నిలిచాయి.

మర్రిగూడ : మండలంలోని వట్టిపల్లి ప్రీమియర్ లీగ్ మండల స్థాయి క్రికెట్ టోర్నమెంట్ ఆదివారం ముగిసింది. మొదటి బహుమతి యరగండ్లపల్లి, ద్వితీయ బహుమతి వట్టిపల్లి గ్రామాల జట్లు గెలుపొందగా వారికి ఇబ్రహీంపట్నం ఎస్ఐ తుప్పరి శ్రీనివాస్ అందజేశారు. ఈ సందర్భంగా క్రికెట్ టోర్నమెంట్ నిర్వహణకు ఎస్ఐ తుప్పరి శ్రీనివాస్ రూ.21,111, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కొడాల అల్వాల్‌రెడ్డి రూ.20,116, కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు సల్వోజు భిక్షమాచారి రూ.10,116 అందజేశారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మారగోని వెంకటయ్య, ఆర్గనైజర్ కొండేటి గిరి, కొంపల్లి నాగరాజు, గాదగోని శ్రీకర్, మామిడి గణేశ్, బూరెల రవి, గంట రాజు, మామిడి విజయ్, బూరెల రఘు, సల్మాన్, అనిల్, వంశీ పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



నాంపల్లి : సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు



చిట్యాల: పెద్దకాపర్తిలో సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు

మునుగోడు: మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 2005-06 విద్యా సంవత్సరంలో పదో తరగతి చదివిన విద్యార్థులు ఆదివారం మునుగోడులో ఆత్మీయ సమ్మేళనం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా తమకు విద్యా బుద్ధులు నేర్పిన ఉపాధ్యాయులకు పూలమాలలు వేసి శాలువాలు కప్పి జ్ఞాపికలు అందజేసి సన్మానించారు.

పెద్దకాపర్తిలో..

చిట్యాల: మండలంలోని పెద్దకాపర్తి జెడ్పీహెచ్ఎస్‌లో 1997-98 విద్యా సంవత్సరంలో ఎస్సెస్సీ చదివిన విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనం నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా ఆనాడు తమకు చదువు చెప్పిన ఉపాధ్యాయులను సత్కరించి, జ్ఞాపికలు అందజేశారు.

నాంపల్లి : మండల కేంద్రంలోని విజ్ఞాన్ ఉన్నత పాఠశాలలో 2011-12 విద్యా సంవత్సరం ఎస్సెస్సీ బ్యాచ్ విద్యార్థులు ఆదివారం సాయి కృష్ణవేణి ఇంగ్లిష్ మీడియం పాఠశాలలో ఆత్మీయ సమ్మేళనం ఘనంగా జరుపుకున్నారు. తమకు చదువు నేర్పించిన గురువులను శాలువాలతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు తిరుమణి శేఖర్, ఒంటెద్దు వెంకట్‌రెడ్డి, రవి, పచ్చిపాల నర్సింహ, కర్నె యాదయ్య, గాదెపాక సైదులు, తిరుమణి మోహన్, ఏకుల రమేష్, పూర్వ విద్యార్థులు వెంకట్‌రెడ్డి, లక్ష్మీప్రసన్న, శ్రీకాంత్, రవి, శ్రీను, అచ్చుత్, లక్ష్మణ్, ఆఫీస్, వసంత, ధనమ్మ, గణేశ్, నగేష్, కృష్ణ, వైష్ణవి, విజయ్య, తదితరులు పాల్గొన్నారు.



మునుగోడు : సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు, అధ్యాపకులు

ప్రజలను కంటికి రెప్పలా కాపాడుకుంటా

- మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి

మునుగోడు: నియోజకవర్గ ప్రజలను కంటికి రెప్పలా కాపాడుకుంటానని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అన్నారు. జనవరి 19న తన తల్లి సుశీలమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మునుగోడులోని తన క్యాంపు కార్యాలయంలో మెగా కంటి వైద్య శిబిరం నిర్వహించి 450 మందికి కంటి ఆపరేషన్లు చేయించారు. ఆదివారం మరొకమారు వైద్య శిబిరం ఏర్పాటు చేసి ఆపరేషన్లు చేయించుకున్న వారికి వైద్యులతో పరీక్షలు చేయించారు. అంతేకాకుండా మరో 310 మందికి కూడా వైద్య పరీక్షలు చేయించి అందులో 216 మందిని కంటి ఆపరేషన్ల కోసం హైదరాబాద్‌కు పంపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కంటి వైద్య సేవలు పొందలేని పేదలు తనను సంప్రదిస్తే వారికి అవసరమైన వైద్యసేవలు అందిస్తానన్నారు. కొందరు పేదలు కంటి వైద్యం చేయించుకోలేక అలాగే జీవనం కొనసాగిస్తున్నారని, అలాంటి వారికి తన తల్లి సుశీలమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో వైద్యం అందిస్తానన్నారు. రానున్న రోజుల్లో ప్రతి మండల కేంద్రంలో కంటి వైద్య శిబిరాలు నిర్వహిస్తానన్నారు. కార్యక్రమంలో డీసీసీబీ చైర్మన్ కుంభం శ్రీనివాస్‌రెడ్డి, నారబోయిన రవిముదిరాజ్, యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు మేకల ప్రమోద్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు భీమనపల్లి సైదులు, బూడిద లింగయ్యయాదవ్, జాల వెంకన్నయాదవ్, దోటి నారాయణ, పాల్వాయి చెన్నారెడ్డి, లింగస్వామి, భాస్కర్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



వృద్ధురాలితో మాట్లాడుతున్న ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి

నేటి నుంచి వీరబ్రహ్మేంద్రస్వామి బ్రహ్మోత్సవాలు



పగిడిమర్రి గ్రామంలోని సీతారామచంద్ర స్వామి, వీరబ్రహ్మేంద్ర స్వామి ఆలయాలు

కనగల్ : మండల పరిధిలోని పగిడిమర్రి గ్రామంలో 71 సంవత్సరాల చరిత్ర కలిగిన శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వామి, శ్రీ సీతారామచంద్ర, లక్ష్మణ, శ్రీ ఆంజనేయ, రేణుక ఎల్లమ్మ బ్రహ్మోత్సవాలు సోమవారం నుంచి ఈ నెల 14వరకు జరగనున్నాయి. 10న శ్రీ సీతారామచంద్ర స్వామి ఆలయంలో హోమం, విఘ్నేశ్వరపూజ, నవగ్రహ పూజలు, 11న శ్రీ జమదగ్ని రేణుక ఎల్లమ్మ కల్యాణ మహోత్సవం, బోనాలు, అర్చనలు 12న శ్రీ సీతారామచంద్ర స్వామి కల్యాణం, వీరబ్రహ్మేంద్ర స్వామి రుద్ర హోమం, కుంకుమార్చనలు 13న శ్రీ వీరబ్రహ్మేంద్రస్వామి కల్యాణ మహోత్సవం, సాయంత్ర రథోత్సవం 14న అగ్నిగుండాలు నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. హోమంపై కుర్చునే దంపతులు రూ.516 చెల్లించాలన్నారు. ఈ ఉత్సవాలకు భక్తులు భారీ సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలన్నారు.

ఘనంగా పీఆర్‌టీయూ ఆవిర్భావ దినోత్సవం

నల్లగొండ: పీఆర్‌టీయూ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఆదివారం నల్లగొండలోని పీఆర్‌టీయూ భవన్‌లో యూనియన్ జిల్లా అధ్యక్షుడు డీవీఎస్ ఫణికుమార్ జెండా ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సంఘం రాష్ట్ర మాజీ అధ్యక్షుడు పేరి వెంకటరెడ్డి హాజరై మాట్లాడుతూ ఎమ్మెల్సీ అభ్యర్థి పింగిలి శ్రీపాల్‌రెడ్డిని గెలిపించాల్సిన బాధ్యత ఉపాధ్యాయ, అధ్యాపక వర్గంపై ఉందన్నారు. అనంతరం రిటైర్ అయిన ఉపాధ్యాయులను సన్మానించారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి మేకల జానారెడ్డి, ఉమ్మడి జిల్లా మాజీ అధ్యక్షుడు భిక్షంగౌడ్, గొర్రె సుదర్శన్‌రెడ్డి, బసిరెడ్డి రవీందర్‌రెడ్డి, కాలం నారాయణ్‌రెడ్డి, ఒరుగంటి శ్రీనివాసులు, సునీల్, కరుణాకర్‌రెడ్డి, యూసుఫ్ పాష, కళావతి, సువర్ణ పాల్గొన్నారు.



జెండా ఆవిష్కరిస్తున్న పీఆర్‌టీయూ నాయకులు

నేడు ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ధర్నా



మాట్లాడుతున్న లూర్థు మారయ్య

కేతేపల్లి: కేంద్ర బడ్జెట్‌లో రాష్ట్రానికి జరిగిన అన్యాయాన్ని నిరసిస్తూ ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఈ నెల 10న హైదరాబాద్‌లోని ఇందిరాపార్కు వద్ద నిర్వహించనున్న ధర్నాకు ప్రజలు అధిక సంఖ్యలో తరలి రావాలని సీపీఎం మండల కార్యదర్శి చింతపల్లి లూర్థుమారయ్య పిలుపునిచ్చారు. ఆదివారం కేతేపల్లి మండలంలోని బొప్పారం గ్రామంలో నిర్వహించిన సీపీఎం గ్రామ శాఖ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కేంద్రం ప్రవేశపెట్టిన బడ్జెట్ పూర్తిగా కార్పొరేట్ వర్గాలకు అనుకూలంగా ఉందన్నారు. సమావేశంలో సీపీఎం నాయకులు సుంకరి సత్తయ్య, గుండగాని భాగ్యమ్మ, నీలం సైదులు, చెరుకు యాదయ్య, వీరమల్లు పాల్గొన్నారు.

సంఘం బలోపేతానికి కృషిచేయాలి

మిర్యాలగూడ టౌన్ : విశ్వబ్రాహ్మణ సంఘం బలోపేతానికి ప్రతిఒక్కరూ కృషి చేయాలని స్వర్ణకార సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి యినుగుర్తి గోవర్ధనాచారి అన్నారు. ఆదివారం స్థానిక మహాత్మా జ్యోతిరావ్‌పూలే బీసీ భవనంలో మండల విశ్వబ్రాహ్మణ సంఘం జనరల్ బాడీ సమావేశాన్ని సంఘం అధ్యక్షుడు శిరసనగండ్ల ఈశ్వరాచారి అధ్యక్షతన నిర్వహించారు. ముందుగా తెలంగాణ మలిదశ ఉద్యమనేత కొత్తపల్లి జయశంకర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం స్వర్ణకార సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి యినుగుర్తి గోవర్ధనాచారి, మండల అధ్యక్షుడు శిరసనగండ్ల ఈశ్వరాచారి, సీనియర్ నాయకులు ఏడుకొండలు, కూరెళ్ల మట్టయ్యచారి మాట్లాడారు. రాబోయే స్థానిక సంస్థ ఎన్నికల నాటికి అన్నీ గ్రామాల్లో కమిటీలను పూర్తి చేయాలన్నారు. అనంతరం సంఘం ముఖ్య సలహాదారులుగా దొంతోజు రామాచారి, కన్నెకంటి ఉపేంద్రాచారి, శిరసనగండ్ల పిచ్చయ్యచారి, ఉపాధ్యక్షుడిగా కన్నెకంటి శ్రీనివాసాచారి, కోశాధికారిగా కొండోజు జనార్ధనాచారిని నియమించి వారికి నియామక పత్రాలు అందజేశారు. సమావేశంలో సంఘం ప్రధాన కార్యదర్శి తాడోజు శ్రీనివాసాచారి, నాయకులు నర్సింగోజు పెద్దయ్యాచారి, దేవులపల్లి రమేష్‌చారి, బంగారు నరేంద్రచారి, భైరోజు రవీంద్రాచారి, తరుబోజు యాదగిరి, భిక్షమాచారి, కాతోజు రామాచారి తదితరులు ఉన్నారు.



గోవర్ధనాచారిని సన్మానిస్తున్న విశ్వబ్రాహ్మణ సంఘం నేతలు

దినసరి కూలీల సమస్యలు పరిష్కరించాలని వినతి

మిర్యాలగూడ టౌన్ : పెరుగుతున్న ధరలకు అనుగుణంగా దినసరి కూలీల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఆదివారం మిర్యాలగూడ రైస్‌మిల్లర్స్ అసోసియేషన్ భవనంలో ది మిర్యాలగూడ పార్‌బాయిల్డ్ మోడ్రన్ రైస్, ఆయిల్ అండ్ దాల్ మిల్లుల్లో పనిచేసే వర్కర్స్ (దినసరికూలీలు) యూనియన్ (టీఎస్‌టీయూసీ) ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆ యూనియన్ నాయకులు మాట్లాడారు. 2025 జనవరి 31వతేదీతో దినసరి కూలీల అగ్రిమెంట్ కాలపరిమితి ముగిసిందని, ప్రస్తుతం పెరుగుతున్న ధరలకు అనుగుణంగా దినసరి కూలీల సమస్యలను పరిష్కరించాలని కోరారు. రోజువారి కూలీ పగలు రూ.900, నైట్ రూ.950, ఆదివారం పనిచేస్తే అదనంగా రూ.250 ఇవ్వాలని, అదే విధంగా వార్షిక బోనస్‌ను ప్రతిఒక్కరికి రూ.3500తో పాటు టవల్, ప్రతి ఒక్కరికి ఈఎస్ఐ, పీఎఫ్ కట్టాలని, ప్రమాద బీమా రూ.8లక్షలకు తగ్గకుండా చూడాలని వినతిలో కోరినట్లు తెలిపారు. వినతిపత్రం అందజేసిన వారిలో యూనియన్ నేతలు ముక్కెర అంజిబాబు, పి.వెంకటేశ్వర్‌రావు, సుమన్, శ్రీనివాస్‌రెడ్డి, వెంకన్న, వెంకట్‌రెడ్డి, పిచ్చయ్య, చెన్నయ్య, మోహన్‌రెడ్డి, అండయ్య, నాగేందర్, సైదులు, కనకయ్య, హుస్సేన్ తదితరులున్నారు.

మాజీ కౌన్సిలర్ సేవలు అభినందనీయం

నల్లగొండ : పట్టణంలోని అలకాపురి కాలనీ అభివృద్ధికి ఫర్హత్ ఫర్హానా ఇబ్రహీం చేసిన సేవలు అభినందనీయమని పలువురు కాలనీవాసులు అన్నారు. పదవీ కాలం పూర్తి చేసుకున్న 21 వార్డు మాజీ కౌన్సిలర్ ఫర్హత్ ఫర్హానా ఇబ్రహీంను ఆదివారం కాలనీ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పలువురు కాలనీవాసులు మాట్లాడుతూ ఐదేళ్ల కాలంలో కాలనీ అభివృద్ధికి ఇబ్రహీం విశేష సేవలు చేశారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు లక్ష్మయ్య , ప్రసాద్, వెంకట్ రెడ్డి, గోశిక ప్రదీప్ ,శివ, వెంకన్న, క్రాంతి, అనురాధ, అరుణ, సావిత్రి తదితరులు పాల్గొన్నారు.



ఇబ్రహీంను సన్మానిస్తున్న కాలనీవాసులు